ప్రజా పక్షం.. ప్రజా గొంతు..
జయ జయహే
సూర్యోదయం
https://suryodhayam.com/
https://epaper.suryodhayam.com/
MANA SHOW
ఆదివారం
21 సెప్టెంబర్
2025

# సైబరాబాద్ పోలీసులు సంచలన కేసుల పరిష్కారంలో మరో విజయపతాకం

**స్వాన్ లేక్ హత్య కేసు గుర్తింపుకు కమిషనర్ అవినాష్ మొహంతి నుండి రివార్డ్**

**తక్కువ కాలంలోనే మూడు ప్రధాన కేసుల్లో ప్రతిభ చాటిన సంపతి కనకయ్య డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్**

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 20:(సూర్యోదయం ): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సంచలనాత్మక స్వాన్ లేక్ హత్య కేసును గుర్తించడంలో కీలక పాత్ర పోషించినందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఐపీఎస్ శనివారం సాయంత్రం ప్రత్యేక రివార్డ్ అందజేశారు. ఈ సందర్భంగా, తక్కువ కాలంలోనే వరుసగా మూడు ప్రధాన కేసులను పరిష్కరించి అరుదైన రికార్డు సృష్టించిన జీడిమెట్ల పోలీస్ ఇన్‌స్పెక్టర్ ని కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.ఇప్పటికే ఇన్‌స్పెక్టర్ ఎటిఎమ్ దొంగతనం కేసు (జీడిమెట్ల), సహస్ర హత్య కేసు (కూకట్‌పల్లి)లను పరిష్కరించి రివార్డులు అందుకున్నారు. తాజాగా స్వాన్ లేక్ హత్య కేసును విపులంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవడంలో చూపిన ప్రతిభకు మూడో రివార్డ్ వరించింది.ఈ విజయాల సందర్భంగా సంపతి కనకయ్య డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ:" డిసిపి సురేష్ కుమార్ ఐపీఎస్ , ఎసిపి బాలానగర్ , టీం జీడిమెట్ల , నా శ్రేయోభిలాషుల నిరంతర మద్దతు వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయి" అని కృతజ్ఞతలు తెలిపారు.సైబరాబాద్ పోలీస్ వర్గాల్లో వరుస విజయాలు సాధించిన ఈ ఇన్‌స్పెక్టర్ సహచరులకూ ప్రేరణగా నిలుస్తున్నారు.







# పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ అండ కుత్బుల్లాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు తక్షణ స్పందన**

**- హన్మంత్ రెడ్డి ప్రయత్నాలతో మంత్రి శ్రీధర్ బాబు ద్వారా రూ. 60 వేల సహాయం**

**-పలు డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత**

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 20:(సూర్యోదయం ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో సహాయం అందిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తోంది. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పలువురు పేదలు చికిత్స ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి రావడంతో, ఆయన వెంటనే స్పందించారు. హన్మంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని సంప్రదించడంతో, శస్త్రచికిత్సలు, వైద్యం కోసం ఒక్కొక్కరికి రూ.60,000 చొప్పున సీఎంఆర్ఎఫ్ ఆమోదింపజేశారు.శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలను (చెక్కులను) లబ్ధిదారులకు అందజేశారు. వీరిలో 132వ డివిజన్ జీడిమెట్ల వాసులు మూడునూరి పుష్పవల్లి (రూ.60,000), చిలుకూరి యాదగిరి (రూ.60,000), నాగిళ్ల దివ్య (రూ.60,000), ప్రగతి నగర్ వాసులు జెర్మయ్య రామానంతుల (రూ.60,000), షేక్ హుస్సేన్ (రూ.60,000), తుమ్మల వెంగల్ రావు (రూ.60,000), ఎ. రామకృష్ణ రావు (రూ.60,000), 126వ డివిజన్ జగద్గిరిగుట్ట ఎ. సరస్వతి (రూ.60,000), అలాగే మరొక లబ్ధిదారునికి రూ.20,000 మంజూరయ్యాయి.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ:"సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదల ఆరోగ్యానికి నిజమైన మేలు జరుగుతోంది. వైద్య సహాయం కావలసిన ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పద్మరావు, గణేష్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి నివారణ దిశగా ప్రభుత్వం చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**ఉమ్మడి ఆదిలాబాద్ (సూర్యోదయం జిల్లా ప్రతినిధి) నస్పూర్,సెప్టెంబర్ 20,**

క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారి సౌజన్యంతో టి.బి. వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టి. బి. వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రధానమంత్రి టి. బి. ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. టి. బి. వ్యాధిగ్రస్తుల సంక్షేమంలో భాగంగా బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వారు 350 పోషకాహార కిట్లను అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కిట్ల ద్వారా మందులతో పాటు పోషక ఆహారం, వ్యాధి నిరోధక శక్తి పెరుగుదల, వ్యాధి నుండి కోలుకోవడం జరుగుతుందని, వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. వ్యాధిగ్రస్తులు 3 నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. జిల్లాలో 797 పాజిటివ్ కేసులు ఉన్నాయని, వ్యాధిగ్రస్తుల వివరాలను నిక్షయ మిత్ర పోర్టల్ లో నమోదు చేయాలని, తద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం 10 మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. మిగతా కిట్లను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వ్యాధిగ్రస్తులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రౌస్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా. వెంకట శ్రీధర్, సంస్థ ప్రతినిధులు, టి. బి. సమన్వయకర్త సురేందర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్తులకు, కిరణా షాప్ యజమానులకు స్వచ్ఛత పై అవగాహన



ఉమ్మడి ఆదిలాబాద్ ( సూర్యోదయం జిల్లా ప్రతినిధి) జైపూర్, సెప్టెంబర్ 20 మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం గ్రామపంచాయతీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో షాపుల యజమానులకు, గ్రామస్తులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా వారితో ప్రతిజ్ఞ చేయించి మానవహారం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఎం పి యు పి స్ (ఉర్దూ) పిల్లలకు కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఉర్దూ పాఠశాలలో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్లను పరిశీలించడం జరిగింది. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కార్యక్రమంలో భాగంగా అర్హులైన రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందించడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమును, ఆవాస్ ప్లస్ సర్వేను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో జి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఏ.సుమన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రూ.38 లక్షల సీసీ రోడ్ పనుల శంకుస్థాపన

**- ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

**- కార్పొరేషన్ నిధులతో మంజూరైన సీసీ రోడ్ నిర్మాణం**

**- శాలువాతో సత్కరించిన కాలనీ వాసులు**

**-కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 20:(సూర్యోదయం ):**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ విజయ దుర్గ నగర్ కాలనీ (జిపిఆర్ లేఔట్) సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను వాసులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన హన్మంత్ రెడ్డి ప్రజల సమస్య పరిష్కారం కోసం కృషి చేసి, కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.38 లక్షల సీసీ రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించారు. శనివారం ఈ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం కాలనీ వాసులు హన్మంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి, 2వ డివిజన్ అధ్యక్షులు సురగాని వీరబాబు గౌడ్, కమిటీ అధ్యక్షులు అంబారెడ్డి వంగల, రాకేష్ రెడ్డి సంకెపల్లి, మురళి, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్ది నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, మెడ వెంకట్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, ఏవి రెడ్డి, విజయ్ కుమార్, సందీప్ రెడ్డి, హరీష్, జెగ్గా మధుసూదన్ రెడ్డి, సురేందర్ కుమార్, గూడూరు మురళి కృష్ణ, సుబ్రహ్మణ్యం (సుబ్బు), యుగంధర్ రెడ్డి , అనేక మంది స్థానికులు హాజరయ్యారు.

## కనుల పండుగలా బతుకమ్మ సంబరాలు

**వసతి గృహ సంక్షేమ అధికారిని కవిత**

**ఉమ్మడి ఆదిలాబాద్ (జిల్లా ప్రతినిధి)**



**లక్షిట్ పెట్ సెప్టెంబర్ 20:**

మంచిర్యాల జిల్లా లక్షిట్ పేట్ పట్టణకేంద్రంలోని ప్రభుత్వ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో బతుకమ్మ పండుగను కనుల పండుగలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించారు. సంప్రదాయ బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ పాఠశాల ఆవరణంతా ఉత్సాహభరితమైన పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వేడుకలో వసతి గృహ సంక్షేమ అధికారిని కవిత మాట్లాడుతూ... తెలంగాణలో ప్రజలందరూ అత్యంత ఆనందంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగ ముఖ్యమైందని పేర్కొన్నారు. పువ్వులను పూజించడం ద్వారా ప్రకృతిని ఆరాధించే అద్భుతమైన సంస్కృతి బతుకమ్మలో దాగి ఉందని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయుల సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

